# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

ఆదివారం 11-1-2026 పేజీలు : 13


### యూట్యూబర్ రాజశేఖర్ కుటుంబానికి

## సన్మానం చేసిన ఎలగొండ ప్రవీణ్



**సంగెం,గీసుగొండ,జనవరి10(ప్రజాజ్యోతి):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ లో కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఎలగొండ ప్రవీణ్ ఆధ్వర్యంలో గొర్రెకుంట గ్రామానికి చెందిన పల్లగొండ రాజశేఖర్ దంపతులు తనకు ఉన్నటువంటి ఆలోచన టాలెంట్ తో యూట్యూబ్ (ట్రోల్ మిర్చి)ను తయారుచేసి సమాజంలో ఇప్పుడు జరుగుతున్న టువంటి రుగ్మతల విషయంలో సినిమాలలో ఉన్నటువంటి పంచ్ డైలాగులను,మద్య తరగతి,పేద కుటుంబాల ఆలోచన సరళి,ఇప్పుడు ఉన్నటువంటి మానవ ఆలోచనలతో కూడినటువంటి రీల్స్ తయారు చేస్తూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు దగ్గరై వారిని ఆనందపరుస్తూ ఆలోచన చేయిస్తూ విక్షకుల ముందుకు వస్తున్నటువంటి రాజశేఖర్ యూట్యూబ్ ఛానల్ ఒక లక్ష (100ఖ)సబ్స్క్రైబర్స్ ను సంపాదించుకున్న సందర్భంగా శనివారం రోజున వారి ఇంటికి వెళ్లి అందులో నటిస్తున్నటువంటి వారి తల్లిదండ్రులను శాలువాలతో అభినందించడం జరిగింది.ఇలాగే మునుముందు కూడా మంచి కాన్సెప్ట్ తో అధిక వ్యూవర్స్ ని సబ్స్కయిబెర్స్ ని పొందాలని సమాజానికి,యువతను సన్మార్గంలో నడిచే విధంగా వీడియోలు ఉండాలని కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో 15వ డివిజన్ కాంటెస్టడ్ కార్పోరేటర్ ఎలగొండ ప్రవీణ్,మాజీ ఎంపీటీసీ పోలేపాక సుమన్,మాజీవార్డు మెంబర్లు ల్యాదల్ల నవీన్, రమేష్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కట్కూరి రవి,పల్లగొండ యుగంధర్,తదితరులు పాల్గొన్నారు

### 18నెలలలో పూర్తి చేసేలా

# నిర్మాణ పనులు చేపట్టాలి

**జిల్లాలో మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఇచ్చినందుకు సీఎంకు ధన్యవాదాలు**

**2027-28విద్యా సంవత్సరానికి నియోజకవర్గ ప్రజలకు బహుమతిగా అందిస్తా**

**పాఠశాలకు భూమి పూజ చేసిన ఎంపీ కడియం కావ్య, శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 10 (ప్రజాజ్యోతి) :** జఫర్గడ్ మండలం కొనాయిచలం గ్రామ సమీపంలో నిర్మించబోతున్న యాంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, తెలంగాణ ఈడబ్ల్యుఐడీసి ఎండీ గణపతి రెడ్డి, లతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్బంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ విద్యే సమాజాన్ని మార్చే శక్తి అని, ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన విద్య అందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భావనను ముందుకు తీసుకువచ్చారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు కూడా కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలన్న సంకల్పంతో ఈ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ పాఠశాలల ద్వారా ఆధునిక తరగతి గదులు, డిజిటల్ బోధన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, క్రీడా సౌకర్యాలు, లైబ్రరీలు, ప్రయోగశాలలు అందుబాటులోకి వస్తాయని, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరిగి పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ విద్యాసంస్థలపై ప్రజల్లో నమ్మకం మరింత బలపడుతుందని తెలిపారు.

మిగతా 4లో...

### ప్రణాళికా బద్ధంగా మురికి కాలువలను

# శుభ్రం చేయాలి

**- నగర మేయర్ గుండు సుధారాణి**

**- పోతన నగర్ లో శానిటేషన్ తనిఖీల నిర్వహణ**



**వరంగల్ సిటీ, జనవరి 10(ప్రజాజ్యోతి):** ప్రణాళికా బద్ధంగా మురుగు కాలువలను శుభ్రం చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి శానిటేషన్ అధికారులను ఆదేశించారు. శనివారం బల్దియా పరిధి 11వ డివిజన్ పోతన నగర్ ప్రాంతంలో నిర్వహిస్తున్న సానిటేషన్ గ్యాంగ్ వర్క్ ను మేయర్ క్షత్ర స్థాయిలో తనిఖీ చేసి సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో డ్రైన్ లను శుభ్రం




## మోడీ విధానాలతో రైతు కార్మికుల పరిస్థితి అగమ్యగోచరం

- రైతు వ్యతిరేక నూతన విత్తన,విద్యుత్తు చట్టాలను ఉపసంహరించాలి
- వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి
- ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్
- రైతు కార్మిక వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో- నిరసన

మిగతా 4లో...

# కేంద్ర ప్రభుత్వం ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకాన్ని పేరు మార్పు పేరుతో నిర్వీర్యం చేసే కుట్రకు పాల్పడుతోంది

**డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి ధన్వంతి లకావత్ గారు**

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 10 (ప్రజాజ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకాన్ని పేరు మార్పు పేరుతో నిర్వీర్యం చేసే కుట్రకు పాల్పడుతోందని డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, కేవలం పథకం పేరు మార్చడం మాత్రమే కాకుండా, గ్రామీణ కూలీలకు ఇచ్చే పని దినాలను తగ్గించడం,వేతనాల చెల్లింపుల్లో తీవ్ర ఆలస్యం, కేంద్రం వాటా నిధులు సకాలంలో విడుదల చేయకపోవడం, రాష్ట్రాలపైఅనవసరమైన నిబంధనలు విధించడం,పని అడిగిన ప్రతి కూలీకి పని కల్పించాల్సిన చట్టబద్ధ బాధ్యతను విస్మరించడం, సోషల్ ఆడిట్, మస్టర్ రోల్ వంటి ప్రక్రియలను క్లిష్టం చేయడం వల్ల కూలీలు పనులు పొందలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులను కేంద్ర ప్రభుత్వం కావాలనే నిలిపివేసి, లక్షలాది మంది గ్రామీణ కూలీల జీవనాధారాన్ని దెబ్బతీస్తోందని ఆరోపించారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం గ్రామీణ పేదల హక్కు అని, దానిని బలహీనపరిచే ఏ ప్రయత్నాన్నైనా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. టీపీసీసీ పిలుపు మేరకు శనివారం నుండి ఫిబ్రవరి 26వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా దీక్ష, శాంతియుత ధర్నా, గ్రామ సభ తీర్మానం తదితర కార్యక్రమాల ద్వారా ప్రజలకు న్యాయం జరిగేలా చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఖండిస్తూ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మ నారాయణ నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రమల్ల సుధాకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ వేముల్ల సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ రాజమౌళి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వంగాల కళ్యాణి



, సేవాదళ్ సుంకరి శ్రీనివాస్ రెడ్డి, అనుబంధ సంఘాల అధ్యక్షులు మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిరా, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు జాఫర్ షరీఫ్, ఆర్టిఏ మెంబర్ అభి గౌడ్, దిశా సభ్యులు బక్క శ్రీను, డిసిసి ప్రధాన కార్యదర్శి వంగాల మల్లారెడ్డి, కొత్త కరుణాకర్ రెడ్డి, జనగామ పట్టణ బిసి సెల్ అధ్యక్షులు పిట్టల సతీష్, మహిళా కాంగ్రెస్ జనగామ పట్టణ అధ్యక్షురాలు శ్రీలత, చింతకింది మల్లేష్,తాజా మాజీ కౌన్సిలర్ గాదపాక రామచంద్రం, మంత్రి శ్రీశైలం, బృంగి భాస్కర్, బోట్ల నర్సింగ రావు, వేముల మల్లేష్, కురుమ సంఘం నాయకులు జాయ మల్లేష్, బోట్ల నర్సింగ్ రావు, వికలాంగుల సంఘం అధ్యక్షుడు మేకల సమ్మయ్య,ఈదులకంటి వెంకటరెడ్డి , ఇప్పలగడ్డ సర్పంచ్ రాజు,కళ్యాణం సమ్మయ్య, మైనార్టీ సీనియర్ నాయకులు ఎండీ అజారుద్దీన్, గౌస్, నోముల రాజు, సిద్ధం శివ, కాముని శ్రీనివాస్, కట్ట కృష్ణ, లింగాల రాజేందర్ రెడ్డి,వార్డు అధ్యక్షులు మచ్చ ప్రవీణ్, విజయ్, మిద్దెపాక స్టాలిన్, ఆజాం,మంతపురి ప్రకాష్ , పులిగిల్ల శివ, బిర్రు సత్యనారాయణ, అందాలు, కడకంచి లక్ష్మ వార్డు అధ్యక్షురాలు అనిత, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు

**వర్ధన్నపేట, జనవరి 10 ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట మండలం, ల్యాబర్తి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ అన్నమనేని ఉమా తండ్రి తక్కలపల్లి నరసింహారావు శనివారం ఉదయం మరణించిన విషయం తెలిసిన ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.ఉషా దయాకర్ రావు నరసింహారావు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, పార్టీలో పనిచేసిన కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ కార్యకర్తలు, యువజన నాయకులు, సోషల్



మీడియా నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం యూత్ ప్రెసిడెంట్ గా రాజు నాయక్

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 10:** ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం యూత్ ప్రెసిడెంట్ గా మండలంలోని నగరంపల్లి గ్రామానికి చెందిన భూక్య రాజు నాయక్ ను నియమించారు. హైదారాబాద్ లోని ఎబిబిఎస్ ఎస్ రాష్ట్ర కార్యాలయంలో నియామక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకులు అజ్మీరా రాజు నాయక్, బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ రాజు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ దేవన్ యువజన విభాగం నాయకులు నవీన్,సంతోష్ లకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# రోడ్డు నియమాలు పాటించి ప్రమాదాలు నివారించండి



**నెక్కొండ, జనవరి 10: (ప్రజా జ్యోతి):** రోడ్డు భద్రత ఉత్సవాల్లో భాగంగా శనివారం నెక్కొండలోని మహేశ్వర గార్డెన్స్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగం ప్రమాదాలకు మూలమని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు విధిగా డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలను కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ఆటోలు, జీపుల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదని, డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ మాట్లాడటం ప్రాణాంతకమని పేర్కొన్నారు. రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటించినప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ సీఐ శ్రీనివాస, మోటార్ వెహికల్ సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్, నెక్కొండ పోలీసు సిబ్బందితో పాటు మండల పరిధిలోని ఆటో, జీపు, స్కూల్ బస్సుల డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫ్రొబెల్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**పాఠశాల ఆవరణలో రంగవల్లుల వెల్లువ**

**ఉత్సాహంగా పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు**

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 10:** ఫ్రొబెల్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా రంగవల్లులతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ మాట్లాడుతూ సంక్రాంతి ప్రాముఖ్యతను విద్యార్థులకు అవగాహన కల్పించేందుకే ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల వేషధారణలు అందరినీ అలరించాయి. దీంతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పబ్బ శంకర్ గౌడ్ సుంకరి జగన్ రెడ్డి ల్యాదల్ల యాదగిరి గౌడ్,లు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పూర్తి పారదర్శకతతో అందజేయడం జరుగుతుంది

**పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**



**కొడకండ్ల, జనవరి 10 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పూర్తి పారదర్శకతతో అందజేయడం జరుగుతుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. కొడకండ్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు, యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 45 మంది అర్హులైన లబ్ధిదారులకు మొత్తం రూ. 45,05,220/- విలువైన కళ్యాణలక్ష్మి--షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారుల చేతికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాల సమయంలో ఎదురయ్యే ఆర్థిక భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకాలు సామాజిక సమానత్వాన్ని పెంపొందిస్తూ, మహిళల ఆత్మగౌరవాన్ని బలోపేతం చేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పూర్తి పారదర్శకతతో అమలు జరుగుతుందని, ఎలాంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా లబ్ధిదారులకే ఆర్థిక సహాయం చేరుతోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా మండలంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల లాభాలు అందేలా నిరంతరం కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎమ్మార్వో కోలా చంద్రమోహన్ , మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చెత్త వేస్తే రూ. 10 వేల జరిమానా సమాచారం ఇస్తే రూ. 2 వేల నగదు బహుమతి

**మన ఊరి ఆరోగ్యం మన చేతుల్లో**



**చెన్నారావుపేట జనవరి 10 ( ప్రజా జ్యోతి):** మండల కేంద్రమైన చెన్నారావుపేటను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామ పంచాయతీ నడుం బిగించింది. గ్రామంలో పారిశుధ్యం మెరుగుపరచడం కోసం పంచాయతీ పాలకవర్గం సంచలన నిర్ణయం తీసుకుంది. ఇకపై గ్రామ ప్రధాన రహదారుల వెంట చెత్త వేసే వారికి భారీ జరిమానాలు విధించనున్నట్లు ప్రకటించింది.గ్రామ సౌందర్యానికి విఘాతం కలిగిస్తూ, రోడ్డు ఇరువైపులా చెత్త వేస్తూ పట్టుబడిన వారికి రూ. 10,000/- వేలు జరిమానా విధించబడుతుంది. అని తెలిపారు.ఇందుకోసం గ్రామమంతా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పంచాయతీ ప్రతినిధులు తెలిపారు.రోడ్డుపై చెత్త వేసే వారిని గుర్తించి, ఫోటోలు లేదా వీడియోల ద్వారా సమాచారం అందించిన పౌరులకు పంచాయతీ తరపున రూ. 2,000/- నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, ప్రజలంతా బాధ్యతగా వ్యవహరించి గ్రామాన్ని రోగ రహితంగా మార్చాలని పంచాయతీ కోరింది.

# ప్రణాళికా బద్ధంగా మురికి కాలువలను శుభ్రం చేయాలి

**- నగర మేయర్ గుండు సుధారాణి**

**- పోతన నగర్ లో శానిటేషన్ తనిఖీల నిర్వహణ**



**వరంగల్ సిటీ, జనవరి 10(ప్రజాజ్యోతి):** ప్రణాళికా బద్ధంగా మురుగు కాలువలను శుభ్రం చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి శానిటేషన్ అధికారులను ఆదేశించారు. శనివారం బల్దియా పరిధి 11వ డివిజన్ పోతన నగర్ ప్రాంతంలో నిర్వహిస్తున్న సానిటేషన్ గ్యాంగ్ వర్క్ ను మేయర్ క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో డ్రైన్ లను శుభ్రం చేయడానికి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ను రూపొందించి అందుకు అనుగుణంగా షెడ్యూలు తయారు చేసి వారం రోజుల వ్యవధి అనంతరం మళ్లీ డ్రైన్ ను తిరిగి శుభ్రపరిచేలా ప్రణాళికలు ఉండాలని, శానిటేషన్ విధులను నిర్వహించడానికి వచ్చే క్రమంలో సిబ్బంది చేతి గ్లౌజులు, విజిబుల్ జాకెట్ లు, పి పి ఈ కిట్ లను వెంట తెచ్చుకోవాలని అన్నారు. సైడ్ కాలువలను నిర్దేశిత సమయంలో శుభ్రపర్చాలని వారానికి ఒకసారి డ్రైన్ లను శుభ్రం చేసేలా ఒక యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని ముందుకు వెళ్లాలని, డ్రైన్ లను శుభ్రపరచిన తర్వాత స్థానికులతో సంతకాలు తీసుకోవాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, ఏం హెచ్ ఓ డా.రాజేష్, శానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను, జవాన్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



**నర్సంపేట జనవరి 10 (ప్రజా జ్యోతి):** నర్సంపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బీరం భరత్ రెడ్డి తల్లి బీరం రాధమ్మ ఇటీవల మరణించగా వారి కుమారులు బీరం భరత్ రెడ్డి, బీరం నాగిరెడ్డి, బీరం రవీందర్ రెడ్డి, బీరం భాస్కర్ రెడ్డిలను పరామర్శించిన నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఓర్సు తిరుపతి,మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, గంధం నరేందర్,నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పంబి వంశీకృష్ణ, నర్సంపేట మాజీ సొసైటీ వైస్ చైర్మన్ పాలాయి రవికుమార్, మాజీ చెన్నారావుపేట మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్,జన్ను మురళీ, మంచినీళ్ల నాగరాజు, కొర్ర రాహుల్, భూక్య గణేష్, ఎదరబోయిన రాజేందర్, మచ్చకంటి మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సోమనాథ్ స్వాభిమాన పర్వం

**- కాశీబుగ్గ శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు**

**వరంగల్ సిటీ, జనవరి 10(ప్రజాజ్యోతి):** సోమనాథ్ ఆలయం అనేది విధ్వంసాన్ని, భయాన్ని, కాలాన్ని సైతం జయించిన అపూర్వమైన విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోందని బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పేర్కొన్నారు. సోమనాథ్ ఆలయంపై జరిగిన దాడులకు వెయ్యేళ్లు పూర్తవుతున్న సందర్భంగా, అలాగే 1951లో జరిగిన ఆలయ పునర్నిర్మాణానికి 75 సంవత్సరాలు (అమృతోత్సవం) పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని, భారత ప్రధాని నరేంద్ర మోదీ జనవరి 11న సోమనాథ్ క్షేత్రంలో ప్రారంభించనున్న సహస్ర సంకల్ప యాత్రకు మద్దతుగా దేశవ్యాప్తంగా బిజెపి చేపడుతున్న సోమనాథ్ స్వాభిమాన పర్వ్ కార్యక్రమంలో భాగంగా, వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కాశీబుగ్గ శివాలయంలో శనివారం ఎర్రబెల్లి ప్రదీప్ రావు ప్రత్యేకంగా అర్చన, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ, ఎన్నో దాడులు జరిగినప్పటికీ భారత సంస్కృతి, సనాతన ధర్మ అస్తిత్వాన్ని ఎవరు దెబ్బతీయలేకపోయారని, సోమనాథ్ ఆలయం భారతీయుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తోందని తెలిపారు. ధర్మం, సంప్రదాయం, ఆచార వ్యవహారాలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని, ఈ స్వాభిమాన పర్వ్ ద్వారా యువతలో జాతీయ భావన మరింత బలోపేతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్ మరియు తదితర జిల్లా మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# జిల్లాలో మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఇచ్చినందుకు సీఎంకు ధన్యవాదాలు

**18నెలలలో పూర్తి చేసేలా నిర్మాణ పనులు చేపట్టాలి**

**2027-28విద్యా సంవత్సరానికి నియోజకవర్గ ప్రజలకు బహుమతిగా అందిస్తా**

**పాఠశాలకు భూమి పూజ చేసిన ఎంపీ కడియం కావ్య, శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 10 (ప్రజాజ్యోతి) :**
జఫర్గడ్ మండలం కొనాయిచలం గ్రామ సమీపంలో నిర్మించబోతున్న యాంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, తెలంగాణ ఈడబ్ల్యుఐడీసి ఎండీ గణపతి రెడ్డి, లతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ విద్యే సమాజాన్ని మార్చే శక్తి అని, ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన విద్య అందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భావనను ముందుకు తీసుకువచ్చారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు కూడా కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలన్న సంకల్పంతో ఈ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ పాఠశాలల ద్వారా ఆధునిక తరగతి గదులు, డిజిటల్ బోధన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, క్రీడా సౌకర్యాలు, లైబ్రరీలు, ప్రయోగశాలలు అందుబాటులోకి వస్తాయని, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరిగి పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ విద్యాసంస్థలపై ప్రజల్లో నమ్మకం మరింత బలపడుతుందని తెలిపారు. భవన నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో, ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని ఎంపీ అధికారులకు సూచించారు. యాంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు రాష్ట్ర విద్యా రంగంలో ఒక మైలురాయిగా నిలుస్తాయని, రాబోయే తరాలకు ఇది వెలుగుల బాటగా మారుతుందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు కడియం శ్రీహరిపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా, దానికంటే ఎక్కువగానే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం విద్య, వైద్య రంగాలకు కేరాఫ్‌గా నిలుస్తోందని ఎంపీ పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు తన కుటుంబ సభ్యుల్లాంటివారని భావిస్తూ పనిచేస్తున్నానని తెలిపారు. రెండు నియోజకవర్గాలకు కేటాయించాల్సిన తన ఎంపీ నిధులను కూడా ఎక్కువగా స్టేషన్ ఘనపూర్ అభివృద్ధికే వినియోగిస్తున్నానని స్పష్టంగా చెప్పారు. అదేవిధంగా స్టేషన్ ఘనపూర్ రైల్వే స్టేషన్‌లో పద్మావతి ఎక్స్‌ప్రెస్ నిలుపుదల కోసం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని డాక్టర్ కడియం కావ్య హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి, విద్యార్థులకు తోడ్పడే ఒక మంచి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా, గర్వంగా ఉందని స్టేషన్గన్పూర్ శాసనసభ్యులు శ్రీహరి అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. యాంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు 200 కోట్ల రూపాయలతో అత్యాధునిక హంగులతో కార్పొరేట్ స్థాయిని మించే విధంగా మన విద్యా సంస్థలు బ్రహ్మాండంగా ఉండబోతున్నాయని, పిల్లలకు, ఉపాధ్యాయులకు కావలసిన అన్ని వసతులతో పాఠశాలను నిర్మాణం చేసుకోబోతున్నామని తెలిపారు. కార్పొరేట్ స్థాయి ప్రమాణాలతో క్రీడా ప్రాంగణాలు, తరగతి గదులు, వసతి గృహాలు, ల్యాబ్ లతో పాటు అన్ని రకాల వసతులు ఉంటాయని వెల్లడించారు. యాంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను 18నెలలలో పూర్తి చేసే విధంగా నిర్మాణ పనులు చేపట్టాలని కాంట్రాక్టర్ కు సూచించారు. 2027-28విద్యా సంవత్సరానికి నియోజకవర్గ ప్రజలకు బహుమతిగా అందించే విధంగా నిర్మాణ పూర్తి చేయాలని అన్నారు. ఈ భవనంలో నాలుగు గురుకులాలు ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ పాఠశాలలు ఒకే చోట ఉండబోతున్నాయని తెలిపారు. నేను ఆడపిల్లల విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తానని కావున ఇక్కడ మనం ప్రారంభించుకునే ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆడపిల్లలకే కేటాయించాలని జిల్లా కలెక్టర్ ఎండీ లని కోరారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా రెండుసార్లు విద్యాశాఖ మంత్రిగా పనిచేశానని తెలిపారు. విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టి



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో, తెలంగాణలో ఎక్కువ గురుకుల పాఠశాలలను నేను మంత్రిగా ఉన్న సమయంలోనే మంజూరు చేయడం నాకు గర్వాంగా ఉందని అన్నారు. ఒకవైపు పేద పిల్లలందరికీ ప్రమాణాలు కలిగిన విద్యను అందించాలని ఆలోచన చేసి గురుకుల పాఠశాలలకు శ్రీకారం చుట్టడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1650 నుంచి 1700 గురుకుల పాఠశాల రావడం అంటే ఇదొక రికార్డు అని చెప్పారు. ఈ 1700 గురుకుల పాఠశాలలో దాదాపు పది లక్షల మంది పేద బిడ్డలు నాణ్యమైన విద్యను అందుకుంటున్నారని తెలిపారు. ఈ గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న పిల్లలే కార్పొరేట్ స్కూల్లలో చదువుతున్న పిల్లలతో పోటీపడి అనేక మంది పోటీ పరీక్షలలో వాళ్ళ సత్తా చాటి బ్రహ్మాండమైన ఉద్యోగాలను సంపాదించుకుంటున్నారని తెలిపారు. ఏ సమస్యనైనా ధైర్యంగా ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలంటే విద్య అనేది చాలా ముఖ్యమని తెలిపారు. ఈసారి జనగామ జిల్లా పదో తరగతి ఫలితాలలో మొదటి స్థానంలో రావాలని, ఆ దిశగా మేమందరం కూడా కలెక్టర్ కి సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. దాదాపు1400 కోట్ల రూపాయల నిధులు నియోజకవర్గ అభివృద్ధికి తీసుకువచ్చానని అన్నారు. అన్ని పనులు వివిధ దశలలో కొనసాగుతున్నాయని తెలిపారు. రానున్న రెండు సంవత్సరాలలో అన్ని పనులను పూర్తి చేసి ప్రజల ముందుకు తీసుకువస్తానని హామీ ఇచ్చారు.జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ యాంగ్ ఇండియా ఇన్నిటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా నిలవబోతుందని తెలిపారు. జనగామ జిల్లాలో మొట్ట మొదటగా ఇంటిగ్రెటెడ్ పాఠశాల మంజూరు కావడం ఎమ్మెల్యే కడియం శ్రీహరి తోనే సాధ్యం అయిందని అన్నారు. అత్యాధునిక సదుపాయాలు, అన్ని రకాల వసతులతో యాంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ పాఠశాల ఉండబోతుందని తెలిపారు. పిల్లల చదువుతో పాటు ఈ పాఠశాల ఏర్పాటు తో ఈ ప్రాంతం గణనీయంగా అభివృద్ధి చెందనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఆర్డివో వెంకన్న, ఈడబ్ల్యుఐడీసి, విద్యా శాఖ అధికారులు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ విధానాలతో రైతు కార్మికుల పరిస్థితి అగమ్యగోచరం

**-రైతు వ్యతిరేక నూతన విత్తన,విద్యుత్తు చట్టాలను ఉపసంహరించాలి**

**-వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి**

**-ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్**

**-రైతు కార్మిక వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో- నిరసన**




**నర్సంపేట జనవరి 10 (ప్రజా జ్యోతి ):**
నర్సంపేట కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలతో రైతుల కార్మికుల పరిస్థితి ఆందోళన కరంగా మారిందని తక్షణమే నాలుగు లేబర్ కోడ్స్, నూతన విత్తన, విద్యుత్తు చట్టాలను, వి బి జి రామ్ జి పథకాన్ని ఉపసంహరించాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్), అఖిలభారత కార్మిక సంఘాల వేదిక (ఏఐసిటియు), అఖిలభారత వ్యవసాయ కార్మిక సమాఖ్య (ఏ ఐ ఏడబ్ల్యూ ఎఫ్) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక కర్షక కూలీల వ్యతిరేక చట్టాలను వ్యతిరేకిస్తూ తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో భారీ రాస్తారోకో నిర్వహించి నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతాంగం ఆరుగాలం కష్టించి పంటలు పండిస్తున్న సరైన ధర లేక మార్కెట్ దోపిడీకి గురై దివాలా తీస్తూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అలాంటి రైతాంగాన్ని కాపాడటానికి పంటల మద్దతు ధర చట్టం చేయకుండా తాత్సారం చేస్తూ రైతులకు హాని కలిగించే విధంగా ఇతర కంపెనీలకు కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూరే విధంగా నూతన విత్తన చట్టాన్ని అలాగే కేంద్ర విద్యుత్ చట్టాన్ని తీసుకురావడం అన్యాయం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు కనీసం వంద రోజులు ఉపాధి కల్పించే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సైతం సరిగ్గా అమలు చేయకుండానే వికసిత్ భారత్ జి రామ్ జి పథకంగా మార్చి గత చట్టానికి తూట్లు పొడిచిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇలాంటి విధానాలను మానుకోవాలని లేకపోతే ప్రజా పోరాటాలతో తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. ఏఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ కార్మిక వర్గానికి ఎంతో ఉపయోగకరంగా ఉండే 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకురావడంతో కార్మిక హక్కులను హరించి పెట్టుబడుదారులకు అనుకూలంగా మార్చినట్లు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక హక్కులను కాపాడుతామని చెప్పి అధికారంలోకి వచ్చి ఇలాంటి కార్మిక వ్యతిరేక విధానాలు తీసుకురావడం దారుణం అన్నారు ఇప్పటికైనా అలాంటి చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసిటియు రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నర్ర ప్రతాప్ ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబా బాబురావు ఏఐసిటియు జిల్లా అధ్యక్షుడు సుంచు జగదీశ్వర్ జిల్లా ఉపాధ్యక్షుడు మాలోత్ సాగర్ కార్మిక రైతు సంఘాల జిల్లా నాయకులు తాటికాయల రత్నం ఐతం నాగేష్ గణిపాక ఓదెలు మహమ్మద్ మహబూబ్ పాష మహమ్మద్ మాశూక్ ఎగ్గని మల్లికార్జున్ మాలి ప్రభాకర్ జక్క అశోక్ మార్త నాగరాజు మార్తసుధ యాదగిరి లతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామంలో అన్ని వాడలలో పరిశుభ్రంగా ఉంచాలి

**కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్**



**కొడకండ్ల, జనవరి 10 (ప్రజాజ్యోతి) :** గ్రామంలో అన్ని వాడలు పరిశుభ్రంగా ఉంచాలని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ శనివారం అన్నారు. గ్రామంలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ద్వారా అన్ని వాడల్లో పరిశు ధ్య పనులను డ్రైనేజీ లను శుభ్రం చేసే పనులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చాలా రోజులుగా గ్రామంలో పనులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని పూర్తి చేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే పనులు చేపడుతున్నట్లు వివరించారు. వీధి దీపాలు, సెంట్రల్ లైటింగ్ , త్రాగునీరు, లీకేజీ పనులు కరెంట్ సరఫరా పనులు మరమత్తులు ప్రణాళిక బద్దంగా చేస్తున్నట్లు అన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ షన్న, డైరెక్టర్ బత్తుల వెంకన్న, వార్డ్ సభ్యులు అందే సైదులు, కోట రాజు, అందే అరుణ్, సరోజన, పద్మ, సాయి, వెంకన్న, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వేల్పుల కట్టయ్యకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నివాళి



**చెన్నారావుపేట జనవరి 10 ( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు వేల్పుల బిక్షపతి తండ్రి వేల్పుల కట్టయ్య దశదిన కర్మ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై, కట్టయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శోకతప్త హృదయంతో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, ఎన్నికల కన్వీనర్లు, క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ విల్ సంస్థ ఆధ్వర్యంలో పేద వృద్దులకు దుప్పట్ల పంపిణీ



**పాలకుర్తి జనవరి 10/ ప్రజా జ్యోతి /** మండలం లోని ఈరవెన్ను గ్రామంలో శనివారం ఫ్రీ విల్ సంస్థ ఆధ్వర్యంలో పేద వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు కొడిశాల వినయ్, సంస్థ అడ్వైజర్ కుడిశాల బాబు మాట్లాడుతూ పేదలకు వృద్ధులకు సేవ చేయడమే మా సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈరోజు గ్రామం తో పాటు పలు గ్రామంలోని వందమందికి పైగా వృద్ధులకు దుప్పట్లను మరియు భోజనం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాదరి కుమారస్వామి, లొంక ఐలయ్య, బిర్రు సోమేశ్వర్, జక్కుల రాజు, కొడిశాల బాబు, మహేందర్, డీలర్ కొడిశాల శోభారాణి, పాస్టర్లు జాకోబ్ ఇశ్రాయిల్, మైఖేల్, సంస్థ చైర్మన్ కొడిశాల మానస, ప్రధాన కార్యదర్శి కొడిశాల పవన్ కళ్యాణ్, కోశాధికారి అలువాల నవీన్ పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అసంపూర్తి భవనం పూర్తి




**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 10 (ప్రజాజ్యోతి) :** ఫ్రాంక్లిన్ టెంప్లెటన్ సంస్థ -- రౌండ్ టేబుల్ ఇండియా వారి సహకారంతో జనగాం జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) లోని అసంపూర్తి భవనాన్ని పూర్తిచేసి విద్యార్థినులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ భవనాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలు సమాజ బాధ్యతతో ముందుకు వచ్చి విద్యాభివృద్ధికి తోడ్పడటం అభినందనీయమని తెలిపారు. ఈ భవనం ద్వారా విద్యార్థినులకు మెరుగైన మౌలిక వసతులు లభించాయని, వారు దీనిని సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా వ్యాప్తంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న గుణాత్మక విద్యా కార్యక్రమాలను వివరిస్తూ, విద్యార్థుల్లో నాణ్యమైన విద్యను పెంపొందించేందుకు దిక్సూచి, స్ఫూర్తి పథం వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలకు అనుసంధానంగా ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా వంటి డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫార్మ్‌ల సహకారంతో గణితం, విజ్ఞానం, పోటీ పరీక్షలపై నాణ్యమైన బోధన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రాంక్లిన్ టెంప్లేటన్ సంస్థ ప్రతినిధులు నాగ లక్ష్మ, సునీల్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థినులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. వారి ప్రతిభను బట్టి భవిష్యత్తులో మరిన్ని వసతులు, సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అలాగే రౌండ్ టేబుల్ ఇండియా సంస్థ ప్రతినిధులు అఖిల్ , మాధవ రెడ్డి, కార్తిక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి తమ సంస్థ ఎల్లప్పుడూ సహకరిస్తుందని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సత్యమూర్తి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రోత్సహంతో విద్యాశాఖ అనేక వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, మారుమూల ప్రాంతాల్లో కూడా కార్పొరేట్ సంస్థలు కనీస వసతులు కల్పించడంలో భాగస్వామ్యం కావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఈబి సహాయ కార్యదర్శి మెరుగు రామరాజు, పాఠశాల ఉపాధ్యాయులు హిమ బిందు, శ్రీనివాస్ అలియా, షాగ రవి పాటు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థినులు, స్థానికులు పాల్గొన్నారు. ఈ భవనం పూర్తి కావడంతో పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపడి, బాలికల విద్యాభివృద్ధికి మరింత దోహదం చేస్తుందని అధికారులు, విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు.

# పాలకుర్తి శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో హైకోర్టు రిజిస్టర్ పూజలు



**పాలకుర్తి జనవరి 10 / ప్రజా జ్యోతి /** మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మనరసింహ స్వామి ఆలయంలో శనివారం హైకోర్టు రిజిస్టర్ డి.రవీంద్ర శర్మ,సురేఖ దంపతులు స్వామి వారికి ఆర్డిఓ గోపి రామ్ దంపతులు స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించ డం జరిగినది. అనంతరం హైకోర్టు రిజిస్టర్ దంపతులకు, ఆర్డిఓ గోపి రామ్ దంపతులకు అర్చకులు స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించి, స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ ఈవో భాగం లక్ష్మ ప్రసన్న, ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ,అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, ఎస్సై దూలం పవన్ కుమార్, ఆలయ సిబ్బంది ముంజ రాములు పాల్గొన్నారు.

# తెలంగాణ షెడ్యూల్డ్ కులాల ఆధ్యాయన కేంద్రంలో ఉచిత శిక్షణ దరఖాస్తులకు ఆహ్వానం

**వరంగల్ కలెక్టరేట్ జనవరి 10 (ప్రజా జ్యోతి):** ఉమ్మడి వరంగల్ జిల్లా లోని డిగ్రీ పూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీ, బి సి, మైనారిటీ మరియు దివ్యాంగుల నిరుద్యోగుల కు తెలంగాణ షెడ్యూల్డ్ కులాల ఆధ్యాయన కేంద్రం ద్వారా 5 మాసాల పాటు వివిధ రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలతో పాటు, ఆర్. ఆర్. బి, బ్యాంకింగ్ మరియు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ వంటి పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకొనుటకు 09.01.2026 నుంచి 30.01.2026 వరకు ఫ్ట్రజూ:ẞ/ఒర్బుఎఎఔతిఎశ్రీవ.ఎశీ.ఱఅ/ వెబ్ సైట్ నందు వార్షిక ఆదాయం 3 లక్షల వరకు ఉన్నటువంటి వారు ఆన్ లైన్ లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి అర్హులైన వారికి 08.02.2026 (ఆదివారం) న తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ క్యాస్ట్ స్టడీ సర్కిల్ హైదరాబాద్ వారిచే హన్మకొండలో 11.00 ూ.వీ నుండి 1.00 ్రా.వీ వరకు పరీక్ష నిర్వహించబడుతుంది. ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు 20. 02. 2026 నుంచి 19. 07. 2026 వరకు ఆర్ టి సి కాలనీ వడ్డేపల్లి, హన్మకొండ నందు గల స్టడీ సర్కిల్ లో తరగతులు నిర్వహించబడుతాయి. శిక్షణ కాలమలో ఉచిత భోజన, వసతితో కూడిన అనుభవం కలిగిన అధ్యాపకులచే శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఇంతకు ముందు ఏదేని ప్రభుత్వ సంక్షమ శాఖ ద్వారా శిక్షణ పొందిన వారు అనర్హులు. పూర్తి వివరములకు ఫ్ట్రజూ:ẞ/ఒర్బుఎఎఔతిఎశ్రీవ.ఎశీ.ఱఅ/ లో చూడగలరూ. ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలి అని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ హన్మకొండ జిల్లా అధికారి బి.నిర్మల షెడ్యూల్డ్ కులాల అధ్యయన కేంద్రం ఉమ్మడి వరంగల్ జిల్లా సంచాలకులు డా.కె.జగన్ మోహన్ తెలిపినారు.

# చిన్నరిని ఆశీర్వాదించిన అంబేద్కర్ యువజన సంఘము నాయకులు



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 10:** గణపురం మండలం గాంధీనగర్ వాస్తవ్యులు బిఆరెస్ జిల్లా నాయకులు రత్నం రవి కూతురు మోరే శ్రమిక - సంతోష్ ల కుమారుడు ప్రద్యుమ్యాన్ మొదటి పుట్టినరోజు సందర్భంగా ఘనంగా నిర్వహించిన పుట్టినరోజు వేడుకలలో హాజరై ఆశీర్వదించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్ బిజెపి రాష్ట్ర నాయకులు మంద మహేష్ మండల నాయకులు చిలువేరు ఉదయాకర్ మూల రఘు పాల్గొని ఆశీర్వదించడం జరిగింది.

# విద్యార్థులు నిరంతర అభ్యాసంతో పాటు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి పెట్టాలి

## కిట్స్ ప్రిన్సిపాల్ కె.అశోక రెడ్డి



**హసన్‌పర్తి,జనవరి-10(ప్రజాజ్యోతి):** కాకతీయ సాంకేతిక విజ్ఞాన సంస్థ (కిట్స్) వరంగల్‌కు మరో ప్రతిష్ఠాత్మక ఘనత దక్కింది. ఈ విద్యాసంస్థకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఏటా ఏడు లక్షల రూపాయల వేతనంతో ప్రముఖ ఈజెన్ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా ఎంపికయ్యారు. ఈజెన్ సంస్థ మూడు దశలలో నియామక ప్రక్రియను నిర్వహించగా, వ్రాత పరీక్ష, సాంకేతిక పరీక్షలు, వ్యక్తిగత ఇంటర్వ్యూలలో కిట్స్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారని సంస్థ ఛైర్మన్, రాజ్యసభ మాజీ సభ్యుడు కెప్టెన్ వి. లక్ష్మకాంతా రావు వెల్లడించారు.ఈ సందర్భంగా కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ, ఈ విద్యాసంవత్సరం (2025--26)లో సివిల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్, సమాచార సాంకేతికం, విద్యుత్, వ్యాపార నిర్వహణ సహా పది విభాగాల నుంచి ఇప్పటివరకు మొత్తం 324 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని తెలిపారు. వీరిలో ఏడుగురు విద్యార్థులు ఏటా ఏడు లక్షల రూపాయల వేతనంతో ఎంపిక కావడం గర్వకారణమన్నారు. రాబోయే రోజుల్లో బహుళజాతి సంస్థలు కిట్స్ ప్రాంగణంలో నియామక కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. విద్యార్థులు నిరంతర అభ్యాసంతో పాటు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. కిట్స్ కోశాధికారి పి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, స్థిరమైన సాధన, ఆధునిక సాంకేతిక నైపుణ్యాల పెంపొందింపే మంచి ఉద్యోగాలకు మార్గమని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను కిట్స్ యాజమాన్య సభ్యులు, ఛైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మకాంతా రావు, ప్రిన్సిపాల్ కె. అశోక రెడ్డి, మాజీ శాసనసభ్యుడు వి. సతీష్ కుమార్, కోశాధికారి పి. నారాయణ రెడ్డి అభినందించారు. అలాగే వివిధ విభాగాల అధిపతులు, శిక్షణ--నియామకాల విభాగాధిపతి, ప్రజాసంబంధాల అధికారి, బోధన, బోధనేతర సిబ్బంది కూడా ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# దొంగ - దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లుగా ఉంది.. కాంగ్రెస్ నాయకుల పరిస్థితి

## మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి



**శాయంపేట జనవరి 10 ప్రజా జ్యోతి:** దొంగ దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లుగా ఉంది కాంగ్రెస్ నాయకుల పరిస్థితి అని మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ చెప్పుతో కొట్టిన వారు ఎవరు? చెప్పు దెబ్బలు తిన్నవారు ఎవరు?అసలు మాకు సంబంధం లేని విషయాన్ని కావల్సుకొని మా నాయకుడు గండ్ర వెంకట రమణారెడ్డి పై లేనిపోని అసత్యపు ఆరోపణలు చేస్తూ తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీ నాయకుల్లారా మీ గొడవలు మీరే పెట్టుకుంటున్నారు, మీ గోతులు మీరే తవ్వుకుంటున్నారు, ఇదంతా ప్రజలు గమనిస్తున్నారు సరైన సమయంలో మీకు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. ఏ పత్రిక వాళ్లు కూడా ఎక్కడ మీ పేరు గాని, మీ నాయకుడి పేరు గానీ రాయలేదు కానీ అది మా నాయకుడే అని మీరే చెప్పుకుంటూ ఎంతో ప్రజాధరణ ఉన్న నాయకుడు రమణారెడ్డి పై అసత్యపు ప్రచారాలు చేస్తే ఊరుకోమన్నారు. ఇలాంటి దిగజార్చుడు పనులు చేయాల్సిన అవసరం మా నాయకుడికి లేదని స్పష్టం చేశారు.మా నాయకుడు గతంలో మన ఊరు మన రమణన్న అనే కార్యక్రమం నిర్వహించినప్పుడు దళిత కుటుంబాలలోనే నిద్ర చేసిన గొప్ప నాయకుడు రమణారెడ్డి అని గుర్తుకు చేశారు. అంతేకాకుండా ఒకసారి ప్రభుత్వ చీఫ్ విప్ రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచిన రమణారెడ్డి దళితున్నే అనేక సార్లు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చేసిన మహనీయుడు రమణారెడ్డి అలాంటి నాయకున్ని పట్టుకొని కొంతమంది లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏదో ఒక గొడవలు చేసుకుంటూ అవతల వాళ్ళ పై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారే తప్ప అభివృద్ధి ఊసే లేదన్నారు. ఇప్పటివరకు రమణారెడ్డి చేసిన అభివృద్ధే తప్ప మీరు తట్టెడు మట్టి పోసింది లేదు అనే గుర్తుకు చేశారు. తెరచాటున ఉండి మీలాగా దొంగ మాటలు చెబుతూ కాలం ఎల్లదీయ్యరు, నికార్సుగా ప్రజల సంక్షమం కోసం పరితపించే మహా నాయకుడు రమణారెడ్డి అన్నారు. నిరంతరం ప్రజలకు సేవ చేయాలనే దృఢమైన సంకల్పంతో నిత్యం ప్రజలతో మమేకమవుతూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ప్రతి పేదోడి కుటుంబంలో తానే పెద్ద కొడుకులా ఉండే గొప్ప మహనీయుడు మా నాయకుడు మా నాయకున్ని పట్టుకొని విమర్శలు చేయడం తగదు అన్నారు.ఇంకొక్కసారి రమణారెడ్డి పై లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదు, అధికారం ఉంది కదా అని నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఊరుకుంటారు అనుకుంటున్నారెమో కానీ మా నాయకుడిని అంటే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఎంతో మంది దళిత సోదరులకు కులాంతర ప్రేమ వివాహాలు చేసి ఆర్థిక సహాయాన్ని అందించారు, మా నాయకుడి సహాయంతో పదవులు అనుభవించి అన్ని తీర్ల లబ్ది పొంది, ఇప్పుడు కాకమ్మ కబుర్లు చెబుతూ అధికార పార్టీలో మా నాయకుడిపై లేనిపోని ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఇకనైనా సోయి తెచ్చుకొని రైతులు యూరియా దొరక అష్ట కష్టాలు పడుతుంటే పట్టించుకోకుండా మీరు మీరే గొడవలు పడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలం వెళ్ళబుచ్చడం సరికాదు అన్నారు. మీరు సరైన నాయకులైతే మాపై బురదజల్లే ప్రయత్నాలు మాని నిజాలు ఏందో తెలుసుకొని రోడ్డుపైకి ఎక్కాలని అన్నారు. ఇలానే చేస్తే రానున్న రోజుల్లో ప్రజలు మీకు సరైన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

## శ్రీ వేద పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**శాయంపేట జనవరి 10 ప్రజాజ్యోతి :**




మండలంలోని పెద్దకొడపాక గ్రామంలో ఉన్న శ్రీ వేద పాఠశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు రంగవల్లులు వేసి, గొబ్బెమ్మలు ఏర్పాటు చేసి సంప్రదాయబద్ధంగా సంక్రాంతి పండుగను జరుపుకున్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులు మరచిపోకుండా వారికి గుర్తు చేసే ఉద్దేశంతో పాఠశాల స్థాయిలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రియాంక, కీర్తి రెడ్డి, వేద, సౌందర్యతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పై ఎంజెపి పాఠశాలలో అవగాహన సదస్సు

**శాయంపేట జనవరి 10 ప్రజాజ్యోతి :**




మండలంలోని మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలలోని విద్యార్థులకు విద్యార్థి తల్లిదండ్రులకు శనివారం ట్రాఫిక్ రూల్స్ పై ప్రిన్సిపాల్ రేవతి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల ఏసీపీ సతీష్ బాబు, సీఐ రంజిత్ రావ్, ఎస్సై పరమేశ్వర్ హాజరై మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరికి తెలియాల్సి ఉందన్నారు. రోడ్డు రవాణా భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా నిర్వర్తించాలన్నారు.ద్విచక్ర వాహనాదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. ఫోర్ వీలర్ వెహికల్ నడిపేటప్పుడు సీట్ బెల్టు ధరించాలన్నారు. రాష్ డ్రైవింగ్, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడపడం నేరం అన్నారు. వాహనదారుల నిర్లక్ష్యంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలియజేశారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని ప్రజలను కాపాడుకోవడమే పోలీస్ బాధ్యత అని గుర్తుకు చేశారు.

## న్యూస్ 10యాజమాన్యంపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

### పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్



**శాయంపేట, జనవరి 10 ప్రజా జ్యోతి :** ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పై, తనపై అసత్య వార్తలు రాసిన న్యూస్ 10 పత్రిక యాజమాన్యంపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్ డిమాండ్ చేశారు. ఇందుకుగాను శాయంపేట మండల కేంద్రంలో న్యూస్ 10 వ్రాసిన వార్తల ప్రతులను కాంగ్రెస్ నాయకులు శనివారం దగ్ధం చేశారు. అనంతరం రవీందర్ మాట్లాడుతూ న్యూ 10 పత్రిక యాజమాన్యం ఆధారాలు లేకుండా ఎమ్మెల్యే పై తనపై అసత్య కథనాలు రాసి మనోవేదనకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకుగాను నిరసన తెలియజేసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సాధారణ కేసులను నమోదు చేశారని అన్నారు. ఇప్పటికైనా పత్రికా యాజమాన్యం బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో పోలీసులు వారిపై వెంటనే ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారమయ్యేంతవరకు శాంతియుతంగా పోరాటం కొనసాగిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మారపల్లి వరదరాజు, మసికే కుమారస్వామి, రేణికుంట్ల సదయ్య, ముక్కెర ప్రేమ్ సాగర్, వినుకొండ శంకరాచారి, రంగు బాబు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# సెయింట్ మేరీస్ హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

## కరస్పాండెంట్ శిభూపాల్

**రాయపర్తి జనవరి 10 ప్రజా జ్యోతి**
సంక్రాంతి సంబరాలలో భాగంగా రాయపర్తి మండలం కా బిట్ర పల్లి సెయింట్ మేరీస్ హైస్కూల్లో శనివారం పలు కార్యక్రమాల్ని నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థుల తల్లులకు మరియు విద్యార్థులకు ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. ఇందులో మొదటి బహుమతి మురిపిరాల గ్రామానికి చెందిన ప్రవళిక రెండో బహుమతి కాట్రపల్లి గ్రామానికి చెందిన అనూష మరియు మూడో బహుమతి కాట్రపల్లి గ్రామానికి చెందిన స్రవంతి గెలుచుకోవా జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలు వివిధ వేషాలతో ఆటపాటలతో భోగిమంటలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కే సోమన్న పాఠశాల కరస్పాండెంట్ శిబూ పాల్ విద్యార్థినీ విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు కే వెంకట్ రెడ్డి పి రవీనా రాజ్ ఆర్ సుధాకర్



అకాడమిక్ కోఆర్డినేటర్ కె ప్రవీణ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎం హరిబాబు జి ప్రసాద్ ఎం దుర్గాప్రసాద్ రమేష్ ఎం మోతిలాల్ సరిత సుజాత సరస్వతి రిజ్వాన అశ్విని రవళి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సెలవుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జనవరి 10 (ప్రజా జ్యోతి)**



సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా దొంగతనాల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సంకీర్త్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రామీణ ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో తమ స్వగ్రామాలకు, బంధువుల ఇళ్లకు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో, ఖాళీగా ఉండే ఇళ్లలో దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సంక్రాంతి పండుగలను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, కాలనీలు, ఒంటరిగా ఉన్న ఇళ్ల పరిసరాల్లో పోలీస్ గస్తీని మరింత పటిష్టం చేసినట్లు తెలిపారు. రాత్రి వేళల్లో ప్రత్యేక మొబైల్ పెట్రోలింగ్ నిర్వహిస్తూ, బీట్ పోలీస్ వ్యవస్థను బలోపేతం చేసి, అనుమానాస్పద కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ప్రజలు ప్రయాణానికి వెళ్లే ముందు తమ ఇళ్లకు బలమైన తాళాలు వేసుకోవాలని, విలువైన వస్తువులు, నగదు, బంగారం వంటి వాటిని ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్‌లలో భద్రపరచాలని సూచించారు. అలాగే పొరుగువారికి, గ్రామ పెద్దలకు సమాచారం ఇవ్వడంతో పాటు, అవసరమైతే స్థానిక పోలీస్ స్టేషన్‌కు ముందుగానే తెలియజేయడం ద్వారా అదనపు భద్రత పొందవచ్చని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి వేళల్లో సరైన వీధి లైటింగ్ ఉండేలా ప్రజలు చూసుకోవాలని, సీసీటీవీ కెమెరాలు ఉన్న వారు అవి సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా పరిశీలించుకోవాలని సూచించారు.సంక్రాంతి పండుగల సమయంలో జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఏవైనా అత్యవసర పరిస్థితులు లేదా అనుమానాస్పద ఘటనలు ఎదురైతే వెంటనే డయల్ 100 కు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజల అప్రమత్తత, పోలీస్ శాఖ సహకారంతోనే జిల్లా వ్యాప్తంగా నేరరహిత వాతావరణంలో శాంతియుతంగా, సురక్షతంగా సంక్రాంతి పండుగలను జరుపుకోవచ్చని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సూచించారు.

# రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో గ్రీన్ వుడ్ విద్యార్థుల ప్రభంజనం



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జనవరి 10 (ప్రజా జ్యోతి)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థులు ఈనెల 7,8,9 తేదీలలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ లో సంతోషపు నైనీ, వెన్నపురెడ్డి మధుప్రియ లు రిక్రియేషనల్ మాతెమాటికల్ థింకింగ్ అనే ఉప అంశంలో గోల్డెన్ రేషియో అనే ప్రాజెక్టుకు రాష్ట్రస్థాయి మొదటి బహుమతి పొందారు. ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం గైడ్ టీచర్ మొగిలి ని మరియు విద్యార్థులను ఘనంగా సత్కరించారు. పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ప్రథమ పురస్కారం అందుకోవడం చాలా ఆనందంగా ఉందని ఇటువంటి ప్రదర్శనలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించి నూతన ఆవిష్కరణలను చేసేందుకు దోహ పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చీర్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్ మరియు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# ఎల్లాపూర్‌లో విద్యుత్ శాఖ ప్రజాబాట కార్యక్రమం

**హసన్‌పర్తి,జనవరి-10(ప్రజాజ్యోతి):**



హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో శుక్రవారం ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను ప్రజలు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా పాతబడ్డ ఇనుప స్తంభాలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలని, దెబ్బతిన్న విద్యుత్ తీగలను మార్చాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యుత్ శాఖ సహాయ ఇంజనీరు, లైన్‌మన్, లైన్ ఇన్‌స్పెక్టర్ హాజరై సమస్యలను పరిశీలించారు. గ్రామ ప్రజల ఇబ్బందులను త్వరితగతిన పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమ్మక్క జాతర పనులను పరిశీలించిన మంకని పద్మ చేరలు



**ఎల్కతుర్తి జనవరి 10 (ప్రజాజ్యోతి)**
మండల కేంద్రంలోని దామెర గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర స్థలాన్ని పరిశీలించిన గ్రామ సర్పంచ్ పద్మ చేరాలు. శనివారం దామెర గ్రామంలో జరిగే సమ్మక్క జాతర పనులను ప్రారంభించి స్థలాన్ని పరిశీలించినట్లు జాతర కమిటీ సభ్యులు తెలిపారు. గత 25 సంవత్సరాలుగా దామెర గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర జరుగుతున్నట్టు సభ్యులు పేర్కొన్నారు. జాతరకు ప్రత్యేక సుమారు పదివేల మంది భక్తులు వస్తున్నారని ఈసారి కూడా భక్తులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్డబోయిన సంపత్ సాతూరి శంకర్, గొర్రె కుమారస్వామి, ఎడ్ల చంద్రారెడ్డి, రెడ్డబోయిన బిక్షపతి, కడారి ఎల్ల స్వామి, దూడపాక నాగేష్, చిర్రా చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# అల్టిట్యూడ్ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

**ఎల్కతుర్తి, జనవరి10 ( ప్రజాజ్యోతి)**



ఎలుకతుర్తి మండల కేంద్రంలోని అల్టిట్యూడ్ పాఠశాలలో సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం అంతా పచ్చని తోరణాలు, రంగురంగుల అలంకరణలతో తెలుగుదనం పొలికపోయేలా పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు కొత్త బట్టలు ధరించి ఆటపాటలతో సందడి చేశారు. ఉపాధ్యాయులు పిల్లలకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించగా, విద్యార్థులు కైట్లు తెచ్చుకొని ఆనందంగా ఆటలాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల ముగ్గులు వేసి అందరినీ ఆకట్టుకున్నారు. ముగ్గుల పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ పుష్కారి కార్తీక్ రావు మాట్లాడుతూ, తెలుగు సంస్కృతి సంప్రదాయాలను పిల్లలకు తెలియజేయాలనే ఉద్దేశంతో సంక్రాంతి వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. సంక్రాంతి పండుగ గొప్పతనం, ఎందుకు జరుపుకుంటారు, ఎలా జరుపుకుంటారు అనే విషయాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్, వైస్ ప్రిన్సిపాల్ లింగం మొగిలి, సరిత, ప్రీ ఫైనల్ ఇంచార్జ్ లావణ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి, ఆశా బేగం, సురేష్, మమత, కవిత, గీత, శ్రావణి, స్వప్న, అనూష, శ్వేత, రమ్య తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ రెడ్డిని కలిసిన వివేకానంద యూత్ సభ్యులు

**ఉత్సవాలకు రావాలని ఎస్ఆర్ఆర్‌కు పిలుపు**

**రాయపర్తి, జనవరి 10 ప్రజాజ్యోతి**



మండలంలోని కాట్రపల్లి గ్రామ స్వామి వివేకానంద యూత్ వ్యవస్థాపక సభ్యులు ముద్రబోయిన శ్రీనివాస్ యూత్ అధ్యక్షులు చెన్నబోయిన కుమారస్వామి ప్రధాన కార్యదర్శి అందే వెంకట మల్లయ్య ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా పార్టీ నాయకులు పరు పాటి శ్రీనివాస్ రెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగాజనవరి 12న గ్రామంలో నిర్వహించే స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలకు హాజరుకావాలని శ్రీనివాస్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు రాజు, మహేశ్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## చలి మంటలు వద్దు ..మందపు దుస్తులు ముద్దు

**పర్యావరణవేత్త రావుల భాస్కరరావు**

**రాయపర్తి జనవరి 10 ప్రజాజ్యోతి**



చలి మంటలు వద్దు మందపు దుస్తులు ధరించడమే ముద్దు అని పర్యావరణ వేత్త రావుల భాస్కరరావు అన్నారు .శనివారం ఆయన ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాయపర్తి మండలం కేంద్రం తో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఈ మధ్యలో చలిపులి విపరీతంగా పెరిగిపోయి ప్రజల కలవరపే డుతున్న చలిపులిని ఎదుర్కోవడానికి మధ్యస్థంగా ప్రజలుబి చలి మంటలను ఆశ్రయిస్తున్నారు. చలిమంటల కాగడం వల్ల అనేక రకాల అనారోగ్య పరిస్థితులు ప్రమాదకరమైనటువంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజల అప్రమత్తంగా ఉండాలని పర్యావరణ ఉద్యమకారులు రావుల భాస్కరరావు తెలిపారు ప్రజలు వరిగడ్డిని వ్యవసాయ పంటల వ్యర్థాలను మరియు ప్లాస్టిక్ కాగితాలను ప్లాస్టిక్ సీసాలను పాత టైర్లను కాలుస్తూ చలి మంటలు కాగు తున్నారని వీటివల్ల ఈ చలిమంటల వల్ల చర్మవ్యాధులు అస్తమా లాంటి ఊపిరితిత్తుల వ్యాధులు చర్మంలో ఉన్నటువంటి సహజ సిద్ధమైన నూనెలు కొవ్వులు డ్రై స్కిన్ లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని కాల్చడం ద్వారా వచ్చిన విషపూరిత వాయువులను పీల్చడం ద్వారా ఊపిరితిత్తుల వ్యాధులు అంతుచిక్కనివి వచ్చే అవకాశం ఉందని క్యాన్సర్ బారిన పాడే అవకాశం ఉందని తెలిపారు

**ప్లాస్టిక్ కాగితాలు కాల్చడం**

ప్లాస్టిక్ కాగితాలు పేపర్లు సీసాలు కాల్చడం ద్వారా డై ఆక్సిన్స్ ప్యూరాన్లు ఇతర కార్బన్ సమ్మేనాలకు సంబంధించిన వాయువులు విడుదల అయ్యి క్యాన్సర్ ను కలిగించే కారకాలు ఉంటాయి అన్నారు. కాబట్టి మండలంలోని గ్రామాల ప్రజలు చలిమంటలకు దూరంగా ఉండి ఆరోగ్యాలను కాపాడుకోవాలని కోరారు.

# గ్రామ అభివృద్ధికి అడ్డుకుని పనులకు ఆటంకం కలిగించి,అభివృద్ధి నిరోధ కులు కావద్దు



**రాయపర్తి జనవరి 10 ప్రజాజ్యోతి**

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం గన్నారం గ్రామ అభివృద్ధికి ఆటంకం కలిగించవద్దని, గ్రామ అభివృద్ధిని అడ్డుకోనీ నిరోధకులు కావద్దు. సర్పంచ్ గడ్డం విజయ సమ్మయ్య, మాజీ సర్పంచులు, బెల్లి పెద్దాపురం, కుక్కల భాస్కర్ ఉప సర్పంచ్ కల్మికొండ పంద్యాలు అన్నారు.శనివారం రాయపర్తి మండలం గన్నారం గ్రామం ప్రాథమిక పాఠశాలలో గ్రామ ప్రజలందరీ సమక్షంలో గ్రామ సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జన్నపూ రెడ్డి శ్రీరామ్ రెడ్డి గ్రామాన్ని కోట్లాది రూపాయలు సొంత ఖర్చులతో గ్రామాన్ని ఒకవైపు అభివృద్ధి చేస్తుంటే గిట్టని కొంతమంది కాంగ్రెస్ నాయకులు అభివృద్ధిని చూసి ఓర్వలేక గ్రామ అభివృద్ధిని ఎలాగైనా అడ్డుకోవాలని ఉద్దేశంతో పాఠశాలను అభివృద్ధి చేయడం కోసం పాఠశాల ఆవరణలో సుమారు 60 లక్షల రూపాయల అభివృద్ధి పనులు చేపడుతుంటే మొరం పోయించి, అదనపు గదిని నిర్మిస్తానని శ్రీరామ్ రెడ్డి తెలిపారని. పాఠశాల ఆవరణలో ఉన్న మూడు చెట్లను కొట్టి వేసి దర్వాజలు తలుపులు కిటికీలు చేయించాలని ఉద్దేశంతో కోయించడం జరిగిందని ఈ విషయం అందరికీ తెలుసని కావాలంటే మేము ప్రూఫ్ చేయడానికి సిద్ధంగా ఉన్నామని గన్నారం గ్రామాన్ని హనుమాన్ గుడి, అంబేద్కర్ విగ్రహం ,పాఠశాల అదనపు గదుల నిర్మాణం, రోడ్లు ఇలాంటి పనులన్నీ తన సొంత ఖర్చులతోనే శ్రీరామ్ రెడ్డి కుటుంబం చేయించిందని అలాంటి మచ్చలేని కుటుంబాన్ని అనుమానించడం సరియైన చర్య కాదని గ్రామం మొత్తం ఆ కుటుంబానికి రుణపడి ఉందని అభివృద్ధిని నిరోధించి అభివృద్ధికి ఆటంకం కలిగించి గ్రామానికి ఉన్న మంచి పేరును చెడగొట్టొద్దని రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపడుతున్న గ్రామాభివృద్ధిలో ముఖ్యమైన భూమిక వహిస్తున్న రామ్ రెడ్డి కుటుంబంను అవమానించ కుండా అభివృద్ధికి సహకరించాలని లేని తీరుకు అభివృద్ధి నిరోదకులకు ప్రజల సమక్షంలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. పాఠశాల అభివృద్ధి పనులలో ఎలాంటి అవినీతి అక్రమాలు జరిగినాయి అని నిరూపిస్తే తాము సిద్ధమని సాక్ష్యలతో నిరూపిస్తామని అన్నారు. మంచి మనసున్న శ్రీరామ్ రెడ్డి కుటుంబానికి అనుమానించి ఇబ్బంది పడవద్దని ప్రజల సమక్షంలో అభివృద్ధి నిరోధకులకు శిక్ష తప్పదని అన్నారు.గన్నారం గ్రామ సర్పంచ్ గడ్డం విజయ -సమ్మయ్య.. మాజీ సర్పంచులు కుక్కల భాస్కర్, బెల్లి పెద్దాపురం.. ఉప -సర్పంచ్ కల్మికొండ బొంద్యాలు, గ్రామ ప్రజలు ఉల్లెంగల సుధాకర్, మండల రాజు. నాగయ్య, గజేందర్ రెడ్డి,చెల్లోజు రమేష్, నందనబోయిన సాంబాశివా,గడ్డం సునీల్, యాదయ్య, పాపయ్య, నర్సయ్య, ప్రభాకర్, ప్రవీణ్, వంశీ, బద్రి, శ్రీకాంత్, బషీరుద్దీన్, వెంకటయ్య, యాకయ్య, పిచ్చయ్య, సుధాకర్, కర్ణాకర్, మహేష్, ప్రభాకర్ రెడ్డి, సోమయ్య, శ్రీను, రాజు, ఐలయ్య,నాగరాజు,నితిన్, తేజ.. గ్రామ మహిళలు.. మరియు తదితరులు పాల్గొన్నారు.

# “శ్రీ రత్న విద్యాలయం”..లో సంక్రాంతి వేడుకలు..!

**- ప్రజ్వల్ సంస్థకి కృతజ్ఞతలు తెలిపిన పాఠశాల కరస్పాండెంట్ మచ్చిక శ్రీలత-వెంకటేశ్వర్లు**



**సంగెం,జనవరి10(ప్రజాజ్యోతి):**

మండలంలోని మొండ్రాయి గ్రామంలోని శ్రీ రత్న విద్యాలయంలో శనివారం రోజున సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.వేడుకలలో భాగంగా పాఠశాల మహిళ పేరెంట్స్ కు రంగవల్లి నిర్వహించడం జరిగింది.దీనిలో మొదటి బహుమతి గూడ శ్వేత,రెండవ బహుమతి దేవులపల్లి లావణ్య,మూడవ బహుమతి కే.రవళి,వీరికి ప్రజ్వల్ సంస్థ బహుమతులు అందజేశారు.మహిళా అధ్యాపక బృందానికి నిర్వహించిన రంగవల్లిలో వైస్ ప్రిన్సిపాల్ వనజకు ప్రథమ బహుమతి వచ్చింది.పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ మచ్చిక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. .అనునిత్యం శ్రమిస్తూ పాఠశాలకు చేదోడువాదోడుగా ఉంటున్న మహిళ పేరెంట్స్ కు కాస్త ఉత్సాహం నింపడానికి పాఠశాల తరపున రంగవల్లి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని,ఈ కార్యక్రమానికి మహిళా పేరెంట్స్ హాజరై విజయవంతం చేసినందుకు వారికి సభాముఖంగా కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా బహుమతులు అందజేయడానికి ఆర్థికంగా సహాయం చేసిన ప్రజ్వల సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం విద్యార్థిని విద్యార్థులు ఆట పాటలతో చూపరులను అలరించారు.రంగవల్లి కార్యక్రమానికి హాజరైన ప్రతి మహిళ పేరెంటుకు యాజమాన్యం బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ మచ్చిక వెంకటేశ్వర్లు శ్రీలత,వైస్ ప్రిన్సిపల్ వనజ,ప్రజ్వల్ సంస్థ ప్రతినిధులు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఐషా,ఇంచార్జ్ నాగరాజు,కోఆర్డినేటర్ భవాని,అధ్యాపక బృందం మంజుల,సునీత,మౌనిక ,రమ్యశ్రీ ,సంధ్య, ప్రవళిక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఉప్పరపల్లి యామాద్రి కుంట చెరువుకు పొంచి ఉన్న ముప్పు

**కట్టకు పడ్డ బుంగ.. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు!**

**గ్రామస్తుల గుండెల్లో గుబులు.. ఏ క్షణమైనా కట్టకు ప్రమాదం!**

**చెన్నారావుపేట జనవరి 10 (ప్రజా జ్యోతి)**

ఉప్పరపల్లి గ్రామ యమాద్రి కుంట చెరువు కట్ట ఇప్పుడు ఒక ‘టైమ్ బాంబు’లా మారింది! లిఫ్ట్ పక్కనే ఉన్న ఈత చెట్టు వద్ద పడ్డ భారీ బుంగ కట్ట పునాదులను కదిలిస్తోంది. బుంగ గుండా నీరు ఉధృతంగా ప్రవహిస్తూ మట్టిని కరిగించేస్తుంటే, మరోవైపు కెనాల్ నీరు వచ్చి చేరుతుండటంతో చెరువు నిండు కుండలా మారుతోంది. నీటి మట్టం పెరిగితే ప్రవాహ వేగానికి కట్ట తెగిపోవడం ఖాయమని, అదే జరిగితే భారీ నష్టం జరుగుతుందని పలువురు గ్రామస్తులు రైతులు పేర్కొంటున్నారు.ఈ ప్రమాదం గురించి స్థానిక సర్పంచ్‌కు, ఇరిగేషన్ ఏఈ (రాజు)కి మొరపెట్టుకున్నా.. వారిలో కనీస స్పందన లేకపోవడం గమనార్హం. “కట్ట తెగి పరిసర ప్రాంతాలు మునిగిపోయాక వస్తారా?” అంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అలసత్వం వల్ల అన్నదాతల కష్టం, వారి భవిష్యత్తు అంధకారమయ్యేలా



కనిపిస్తోంది.

**తక్షణం మేల్కోకపోతే విధ్వంసమే!**

ప్రమాదం ముంచుకొస్తున్నా ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టకపోతే భారీ నష్టం తప్పదని ఉప్పరపల్లి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# చైనా మాంజాలు అమ్మకూడదు

## ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సరిత




**చెన్నారావుపేట జనవరి 10 (ప్రజా జ్యోతి)**

చెన్నారావుపేట మండల కేంద్రంలో పలు కిరణ షాపులను తనిఖీ చేయడం జరిగింది చైనా మంజల ద్వారా పక్షులకి ప్రయాణికులకి చాలా ప్రమాదం ఉన్నదని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సరిత తెలియచేశారు అమ్మకాలు నిషేధించాలని తనకి నిర్వహించారు ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ యోగి పాల్గొన్నారు

# బయటపడిన ఏవో దందా

**సోషల్ మీడియాలో వైరల్ అయిన అధికారి ఆడియో సంభాషణ**

**క్షమించండి.. మళ్లీ జరగదు" అంటూ సర్పంచ్కు రిక్వెస్ట్**

**చెన్నారావుపేట జనవరి 10 (ప్రజా జ్యోతి)**

చెన్నారావుపేట మండలం పదహారు చింతల తండ గ్రామంలోయూరియా కొరత మధ్య అగ్రికల్చర్ ఆఫీసర్ (ఏఓ) టోకెన్లను అక్రమంగా విక్రయించాడన్న ఆరోపణలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. రైతులకు కేటాయించాల్సిన యూరియా టోకెన్లు దళారుల చేతుల్లో ప్రత్యక్షమవ్వడంతో అధికారుల పాత్రపై అనుమానాలు బలపడుతున్నాయి. ఈ వ్యవహారానికి సంబంధించిన ఆడియో సంభాషణలు సోషల్ మీడియాలో వైరల్ కావడం కలకలం రేపింది. ప్రభుత్వ సూచనల మేరకు గ్రామ పంచాయతీల వద్ద రైతులు టోకెన్లు రాయించుకున్నప్పటికీ, జనవరి 6న పెద్ద సంఖ్యలో టోకెన్లు రైతులకు కాకుండా ఇతరులకు కేటాయించబడ్డాయని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ఏఈవో సంతకంతో పెద్ద మొత్తంలో టోకెన్లు వెలుగులోకి రావడం అనుమానాలకు తావిస్తోంది.

### సర్పంచ్-ఏఓ ఆడియో వైరల్

ఈ అంశాన్ని రైతులు గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా, సర్పంచ్ మండల ఏఓకు ఫోన్ చేసి వివరణ కోరారు. "రైతులకు ఎందుకు అన్యాయం చేస్తున్నారు? టోకెన్లు డబ్బులకు అమ్మారా?" అని ప్రశ్నించగా, ఏఓ తన తప్పును అంగీకరిస్తూ "నాకు తెలియకుండా తప్పు జరిగిపోయింది. నన్ను క్షమించండి.. మళ్లీ రిపీట్ కాకుండా చూస్తాను, దండం పెడతా" అంటూ బ్రతిమాలినట్లు ఆ ఆడియోలో వినిపిస్తోంది.అయితే, అధికారికంగా సర్పంచ్ వివరణ కోరినప్పుడు మాత్రం "టోకెన్లు ఎలా మిస్ అయ్యాయో తెలియదు" అంటూ ఏఓ చాకచక్యంగా తప్పించుకున్నాడని గ్రామస్తులు చెబుతున్నారు. దీంతో ఏఓ. స్వయంగా ఈ అక్రమానికి పాల్పడ్డాడా? లేక ఏఈవోలతో కలిసి వ్యవహారం నడిపించాడా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### రైతుల ఆవేదన

యాసంగి పంటల సమయంలో యూరియా కొరత తీవ్రమైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతు వేదికల వద్ద గంటల తరబడి పడిగాపులు కాస్తున్నా సరైన సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు. ఇలాంటి సమయంలో టోకెన్ల అక్రమ విక్రయం జరగడం వల్ల అసలైన రైతులు నష్టపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ రైతులకు న్యాయం చేస్తానని భరోసా ఇచ్చిన నేపథ్యంలో, ఈ ఆరోపణలపై మండల, జిల్లా స్థాయి అధికారులు సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. యూరియా కొరతతో ఇప్పటికే కష్టాల్లో ఉన్న రైతాంగానికి ఈ ఘటన మరింత ఆందోళన కలిగిస్తోంది.

# ఉపాధి హామీ పథకం పేరు మార్చినా పేదలకు నష్టం లేదు

## బిజెపి జిల్లా అధికార ప్రతినిధి- కుందూరు మహేందర్ రెడ్డి



**వర్ధన్నపేట జనవరి 10, ప్రజా జ్యోతి.** ఉపాధి హామీ పథకం పేరును మార్చిన కారణంగా పేద ప్రజలకు ఎలాంటి నష్టం జరగలేదని, దీనిపై కాంగ్రెస్ పార్టీ మరియు వర్ధన్నపేట ఎమ్మెల్యే చేసే విమర్శలు అనవసరమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి అన్నారు. ఈ విషయంపై ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు.కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలోని లోపాలను సరిదిద్దుతూ, నిజమైన లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరే విధంగా పథకాన్ని మార్పులు చేసి, 'వికసిత్ భారత్ 2047 జి రామ్ జి' పేరుతో అమలు చేసేందుకు చట్టపరమైన చర్యలు తీసుకుందని తెలిపారు. పథకంలో పని గంటలు, పని దినాలు పెంచడంతో పాటు రోజువారి వేతనాలను కూడా పెంచడం గ్రామీణ పేదలు, కూలీలు మరియు రైతులకు మేలు చేస్తుందని పేర్కొన్నారు.వ్యవసాయ కాలంలో కూలీల కొరత రాకుండా ఉండేలా చట్టంలో మార్పులు జరిగాయని, దీంతో రైతులకు మరింత ఉపశమనం లభిస్తుందని ఆయన తెలిపారు. పనిచేసిన వారికి మాత్రమే వేతనం చెల్లించే విధానాన్ని తీసుకురావడం పారదర్శకతకు నిదర్శనమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను విమర్శించిన మహేందర్ రెడ్డి, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా 420 మోసాలు చేస్తున్న ప్రభుత్వం ఇది కానే కాదు అని అన్నారు. రైతు భరోసా నిధులు సకాలంలో అందకుండా రైతులు ఇబ్బందులు పడుతున్నారని, రెండు సంవత్సరాలుగా గ్రామపాలన, అభివృద్ధి పనులు నిలిచిపోయాయని ఆయన ఆరోపించారు.వృద్ధులకు ఆసరా పెన్షన్లు, వికలాంగులకు రెట్టింపు నిధులు, ఇందిరమ్మ ఇండ్లు, రూ.500 గ్యాస్ సిలిండర్, మహిళలకు రూ.2500 ఆర్థికసహాయం వంటి హామీలను అమలు చేయకుండానే కాంగ్రెస్ ప్రభుత్వం మౌనంలో ఉందని విమర్శించారు. హామీలను అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంపై విమర్శలు చేయడం ఎమ్మెల్యేకు మరియు రాష్ట్ర ప్రభుత్వానికి తగదని చెప్పారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం పనిచేయాలని మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఆడపిల్లల వివాహానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం

## ఎమ్మెల్యే మామిడాల యశ్వస్విని రెడ్డి

**పాలకుర్తి జనవరి10/ ప్రజా జ్యోతి /**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ఆడపిల్లల వివాహానికి తల్లిదండ్రులకు ఆర్థిక సహాయంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ల సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో శనివారం కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల ను అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పేద మరియు బలహీన వర్గాల కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకాలు మహిళల గౌరవాన్ని కాపాడుతూ, సమాజంలో సమానత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పూర్తి పారదర్శకతతో అమలు జరుగుతుందని అన్నారు. అర్హులైన వారికి మధ్యవర్తులు లేకుండా నేరుగా లబ్ధిదారులకే ఆర్థిక సహాయం అందుతోందని తెలిపారు. నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా తన వంతు కృషి కొనసాగిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల స్థాయి అధికారులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఓటమికి కుంగిపోవద్దు నేనున్నానంటూ భరోసా

**అభ్యర్థులకు ధైర్యం నింపిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

**పార్టీ శ్రేణులకు ఎల్లవేళలా అండగా ఉంటామని వెల్లడి**



**నల్లబెల్లి, జనవరి 10( ప్రజా జ్యోతి):**

ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఓటమి చెందిన అభ్యర్థులు ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని, పార్టీ వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం నల్లబెల్లి మండలంలోని నాగరాజుపల్లిలో గొనె శ్రీదేవి, మామిండ్ల వీరయ్యపల్లిలో యార మధుకర్ నివాసాలకు ఆయన వెళ్లారు. ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి పాలైన వారిని ఆయన పరామర్శించి ఓదార్చారు.?ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ. రాజకీయాల్లో గెలుపోటములు అనేవి సహజమైన ప్రక్రియ అని, ఓడిపోయినంత మాత్రాన కుంగిపోవద్దని హితవు పలికారు. ప్రజల కోసం నిరంతరం పనిచేసే వారికి రాజకీయాల్లో మళ్లీ అవకాశాలు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్తను, నాయకుడిని నేను కంటికి రెప్పలా కాపాడుకుంటాను. పార్టీ పరంగా మీకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటాం అని వారికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి, చెట్టుపెల్లి మురళీధర్, మాజీ ఎంపీపీ కక్కేర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్. మాజీ వైస్ ఎంపీపీ గందే శ్రీనివాస్ గుప్తా, క్లస్టర్ బాధ్యుడు మామిండ్ల మోహన్ రెడ్డి, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించాలి

**బస్వరాజు పల్లి సర్పంచ్ చింత కుంట్ల సునీత శ్రీనివాస్**

**శ్రీ నేతాజీ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి వేడుకలు**




**గణపురం ప్రజాజ్యోతి జనవరి 10**

పండుగల ప్రాముఖ్యత చారిత్రక నేపథ్యన్ని భావితరాలకు అందించాలని బస్వరాజు పల్లి సర్పంచ్ చింత కుంట్ల సునీత శ్రీనివాస్ అన్నారు. శనివారం శ్రీ నేతాజీ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు, రంగవల్లుల పోటీలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ సునీత శ్రీనివాస్ హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పండుగల ప్రాముఖ్యత ప్రతి విద్యార్థికి తెలియాలని ముగ్గుల పోటీలు నిర్వహించడం వల్ల పండగలపై వారికి అవగాహన పెరుగుతుందన్నారు. ముందస్తు సంక్రాంతి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ నేతాజీ పాఠశాల కరస్పాండెంట్ ఉడత సాంబయ్య యాదవ్ ఉపాధ్యాయ బృందంతోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంజీఎం హైస్కూల్ లో ముందస్తుగా వైభవంగా సంక్రాంతి సంబరాలు

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 10**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ప్రకటించిన తరుణంలో గణపురం మండలం చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజీఎం హైస్కూల్ యందు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాలయాజమాన్యం రంగవల్లి, పతంగి పోటీలు నిర్వహించారు మరియు విద్యార్థులకు భోగి పళ్ళు పోసి రంగ వల్లులతో, హరిదాసులతో, భోగిమంటలతో, వివిధ రకాల నృత్య ప్రదర్శనలు చేస్తూ, గాలిపటాలు ఎగురవేస్తూ పండుగ వాతావరణం నెలకొల్పారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ తెలుగువారి ఆచార వ్యవహారాల సంపద సంక్రాంతి అని, మా విద్యాసంస్థకు విద్యార్థుల తల్లిదండ్రులు పోషక మహాశయులు కావున వారి ఆనందోత్సవాల కోసం రంగ వల్లులు ,పతంగి పోటీల వంటి వినూత్న కార్యక్రమం చేపట్టి



రంగవల్లిలో గెలుపొందిన విద్యార్థిని విద్యా ర్థులకు తదనంతరం బొమ్మల కొలువు ఏర్పాటు చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహానికి వారధుల గెలుపుకి పునాదులు

**చెన్నారావుపేటలో అట్టహాసంగా ప్రారంభమైన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్.**

**క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపిన సర్పంచులు కంది శ్వేత--కృష్ణ చైతన్య, ననుమాస కర్ణాకర్ గౌడ్.**



**చెన్నారావుపేట జనవరి 10 (ప్రజా జ్యోతి)**

మైదానంలో పరుగులు తీసే ఆట.. మనసులను కలిపే స్నేహానికి నాంది కావాలని, క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాదు, అవి మానవ సంబంధాలను బలపరిచే అద్భుత సాధనాలని చెన్నారావుపేట సర్పంచ్ కంది శ్వేత--కృష్ణ చైతన్య, పాత ముగ్దుంపురం సర్పంచ్ ననుమాస కర్ణాకర్ గౌడ్ ఉద్ఘాటించారు. శనివారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ మోడల్ హైస్కూల్లో చెన్నారావుపేట యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ను వారు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మైదానం యువత కేరింతలు, క్రీడాకారుల ఉత్సాహంతో మార్మోగిపోయింది. గెలుపు గర్వాన్ని ఇవ్వకూడదు.. ఓటమి నిరాశను మిగల్చకూడదు అని క్రీడాకారులను ఉద్దేశించి సర్పంచులు మాట్లాడుతూ.... క్రీడల ద్వారా వివిధ గ్రామాల యువత మధ్య పరిచయాలు పెరిగి, ఐక్యత సిద్ధిస్తుంది. గెలుపోటములు ఒకే నాణేనికి ఉన్న రెండు పార్శ్వాల వంటివని,ఓటమి ఎదురైనప్పుడు కుంగిపోకుండా, దాన్నే స్ఫూర్తిగా తీసుకుని గెలుపు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని ఇవ్వడమే కాకుండా, ఒత్తిడి లేని మానసిక ఉల్లాసాన్ని ప్రసాదిస్తాయని పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్లో మండలంలోని వివిధ గ్రామాల నుండి సుమారు 30కి పైగా జట్లు బరిలోకి దిగాయి. క్రీడాకారుల ఉత్సాహాన్ని చూస్తుంటే చెన్నారావుపేటలో క్రీడా పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా నిర్వాహకులు క్రీడాకారులకు టీషర్టులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుసుమ నరేందర్, పిట్టల కుమారస్వామి, దుడ్డే వికాస్, డ్యాగల సాయిరాజ్, కుమార్, వార్డు సభ్యులు లక్కరాజు, మూడు రమేష్తో పాటు యూత్ సభ్యులు కుశాల్, సందీప్, ప్రకాష్, రాంచందర్, అనిల్, ధీరజ్, సాయి వరుణ్, శరత్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# సోమనాథ ఆలయం గురించి శివాలయంలో ప్రత్యేక పూజలు



వాజేడు, జనవరి 10, (ప్రజాజ్యోతి): బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది జగపతిబాబు ఆధ్వర్యంలో గుజరాత్ రాష్ట్రంలో గల సోమనాథ ఆలయం పునరుద్ధరణ జరిగి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ సోమనాథ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొననుండడంతో ప్రతీ మండలంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేయాలని రాష్ట్ర భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు వాజేడు మండలంలోని ప్రగళ్ళపల్లి గ్రామంలోగల శివాలయంలో సోమనాథ ఆలయ విశిష్టత గురించి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి ఓంకార జపం చేయించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సంద్ర సోమరాజు, సీనియర్ నాయకులు యాలం సుబ్బయ్య, కుమారి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# లింగగిరి జాతర బందోబస్తు ఏర్పాట్లపై పోలీసు అధికారుల సమీక్ష

**జాతరకు పటిష్ట బందోబస్తు నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి**



**చెన్నారావుపేట జనవరి 10 (ప్రజా జ్యోతి)**

చెన్నారావుపేట మండలంలోని చారిత్రాత్మక లింగగిరి శ్రీ చెన్నకేశవస్వామీ జాతరను పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి తెలిపారు. శనివారం నెక్కొండ సీఐ శ్రీనివాస్ తో పాటు చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి తో కలిసి ఆయన ఆలయ పరిసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ జాతరలో అనుసరించాల్సిన కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. జాతర సమయంలో వాహనాల రద్దీ విపరీతంగా ఉండే అవకాశం ఉన్నందున, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక పార్కింగ్ స్థలాలను కేటాయించాలని సూచించారు. ప్రధాన రహదారులపై వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్లు స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు తోపులాటలకు గురికాకుండా క్రమపద్ధతిలో క్యూ లైన్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వృద్ధులు, పిల్లల పట్ల అప్రమత్తంగా ఉంటూ నిరంతరం పర్యవేక్షించాలని భద్రతా సిబ్బందికి తెలిపారు. ఆలయ ప్రాంగణం పరిసరాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర నిఘా ఉంచనున్నారు. మహిళా భక్తుల రక్షణ కోసం మహిళా పోలీసులను భారీగా మోహరిస్తున్నారు. అలాగే చైన్ స్నాచింగ్ (గొలుసు దొంగతనాలు) జేబు దొంగతనాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా (క్రైమ్) బృందాలను రంగంలోకి దించుతున్నట్లు వెల్లడించారు .సమన్వయంతో జాతర విజయవంతంఆలయ కమిటీ సభ్యులు, రెవెన్యూ మరియు ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ జాతరను ప్రశాంత వాతావరణంలో విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ పెద్దలు, పోలీస్ సిబ్బంది,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆడేపు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీల పోస్టర్ ఆవిష్కరణ



**వరంగల్ తూర్పు జనవరి 10 ప్రజాజ్యోతి**

వరంగల్ తూర్పు నియోజకవర్గం 36 డివిజన్ లో 2026 సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటి ల పోస్టర్ ను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆవిష్కరించడం జరిగింది. సంప్రదాయ సంస్కృతి, కళలను ప్రోత్సహిశీచే ఉద్దేశంతో ఈ మగ్గుల పోటీలను నిర్వహిసున్నామని ఆడేపు ఫౌండేషన్ చైర్మన్ ఆడెపు వెంకటేష్ తెలిపారు. ఈ పోటీ లో 36 డివిజన్ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు, యువతీ యువకులు పాల్గొనడం విశేషం. సంక్రాంతి పండుగకు ప్రత్యేకమైన సంప్రదాయ మగ్గులతో పోటీ ప్రాంగణం ఆహ్లాదకరంగా, పండుగ వాతావరణాన్నితలపించనుంది. కార్యక్రమంలో విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేయనున్నారు. అలాగే పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులు కూడా ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సాంప్రదాయాలను కాపాడుతూ, సామాజిక ఐక్యతను పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆడేపు ఫౌండేషన్ చైర్మన్ ఆడెపు వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ చిదురాలరాజు, అంబటి మీనా, గుండేడి రాజు, సిద్ధరాజు, అనుమాండ్ల స్వాతి, సృజన, స్వాతి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.